సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 81 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 12.07.2025





## నీళ్ల కోసం రోడెక్కిన అన్నదాతలు

- గంట పాటు ట్రాఫిక్ జామ్
- విరమింపజేసిన పోలీసులు

జనగామ, మన చౌరాస్తా : నీళ్ల కోసం అన్నదాతలు రోడ్డెక్కిన ఘటన జనగామ జిల్లాలో జరిగింది. శనివారం ఉదయం జనగామ–వడ్లకొండ రోడ్డులో రైతులు ధర్నాకు దిగారు. బొమ్మకూరు రిజర్వాయర్ నుంచి పొలాలకు వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. దీంతో దాదాపు గంట పాటు ట్రాఫిక్ జామ్ అయ్యింది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని సంబంధింత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామనడంతో రాస్తా రోకో విరమింపజేశారు.

## సీఎంఆర్ లక్ష్యం పూర్తి కావాలి

- రైస్ మిల్లర్లు సహకరించకుంటే చర్యలు తప్పవు
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

2 వ





## ఘనంగా ఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు

- కేక్‌లు కట్ చేసిన సంబురాలు చేసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు
- జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు

3 లో

wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 | 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# జనాభాను నియంత్రించాలి

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ కలెక్టరేట్ మీటింగ్ హాల్లో కలెక్టర్ వరంగల్ అధ్యక్షతన ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వరంగల్ కలెక్టర్ డాక్టర్. సత్య శారదా దేవి మాట్లాడుతూ జనాభా నియంత్రణ అదుపులో ఉండాలి లేకుంటే భావి తరాలకు మౌలిక వసతులు, ఆరోగ్య రంగంపై ఒత్తిడి, విద్యా వనరులపై ప్రభావం, ఉద్యోగ అవకాశాల కొరత, లింగ అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు వస్తాయని అన్నారు. జనాభాను నియంత్రణలో ఉంచడానికి బాలికల విద్యను ప్రోత్సహించాలి, బాల్య వివాహాలను నిర్మూలించాలి, గర్భ నిరోధక పద్ధతులపై అవగాహన కల్పించాలి, ఆర్థిక స్వావలంబన ను ప్రోత్సహించాలి, సామాజిక అభిప్రాయాలను మార్చడానికి ప్రచారం చేయాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలలో జనాభా పెరుగుదల వలన వచ్చు సమస్యల పైన అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమానికి ముందుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.బి సాంబశివరావు ప్రపంచ జనాభా దినోత్సవం ఈ సంవత్సరం థీమ్ "శరీరం.. మనసు సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరి అయిన సమయం" పురస్కరించుకొని ఎం.జీ.ఎం వరంగల్ నర్సింగ్ స్కూల్ వద్ద నుంచి ఎం.జీ.ఎం. సర్కిల్ వరకు నర్సింగ్ విద్యార్థులు ,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డి.ఆర్. ఓ.విజయలక్ష్మి, డిప్యూటీ డీఎం హెచ్‌వోలు డాక్టర్. ఐ.ప్రకాష్, డాక్టర్ కొమురయ్య , ఎంజీఎం ఆర్.ఎం.ఓ. డాక్టర్ శశి కుమార్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మోహన్ సింగ్, ఎం.జీ.ఎం. పీ.పీ.యూనిట్ వైద్యాధికారి డాక్టర్.ఎం.యశస్విని, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.






# సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- రైస్ మిల్లర్లు సహకరించకుంటే చర్యలు తప్పవు
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** లక్ష్యానికి అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్‌ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలని లేకుంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా హెచ్చరించారు. రబీ, ఖరీఫ్ 2024-25 సీఎంఆర్ డెలివరీ, రేషన్ కార్డులు, రెవెన్యూ సదస్సుల లో వచ్చిన దరఖాస్తులు తదితర అంశాలపైన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తహసీల్దార్లు, రైస్ మిల్లర్లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యాలను అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్‌ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలన్నారు. ఖరీఫ్ (వానాకాలం) 2024 -25 సీజన్ కు సంబంధించి 91,827.554 మెట్రిక్ టన్నుల బియ్యానికి గాను 73,664.210 మెట్రిక్ టన్నుల బియ్యం, (80.22%) ఇప్పటికే మిల్లింగ్ చేసి డెలివరీ చేయగా ఇంకా 18,163.344 మెట్రిక్ టన్నులు డెలివరీ చేయాల్సి ఉందని, అలాగే రబీ (యాసంగి) 2024-25 సీజన్ కు సంబంధించి 1,44,834.216 మెట్రిక్ టన్నుల బియ్యానికి గాను 3,81,35.916 మెట్రిక్ టన్నుల బియ్యం, (26.33%) ఇప్పటికే మిల్లింగ్ చేసి డెలివరీ చేయగా ఇంకా 1,06,698.300 మెట్రిక్ టన్నులు డెలివరీ చేయాల్సి ఉందన్నారు. దేవరుప్పుల మండలం మన్‌పహాడ్ గ్రామానికి చెందిన శ్రీసాయి రామ్ మోడ్రన్ బిన్నీ రైస్ మిల్ రబీ 2022- 23 అలాగే 2023-24 పంటకు సంబంధించిన 5.67 కోట్ల విలువగల సీఎంఆర్ ను క్లియర్ చేయనందున యజమాని పి.చంద్రశేఖర్ రెడ్డి పైన క్రిమినల్ కేసు వేయడం జరిగిందన్నారు. అలాగే రెవెన్యూ రికవరీ ఆక్ట్ ప్రకారం ఆస్తుల జప్తుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా రైస్ మిల్లర్ యజమానులు, సివిల్ సప్లై అధికారులు సమన్వయంగా పని చేయాలిసిన అవసరం ఉందన్నారు. సమావేశంలో ఆర్డీవోలు, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.





## 14న కలెక్టరేట్ ముందు నిసరన

**చేర్యాల, మన చౌరాస్తా :** వృత్తి దిన చర్యలో భాగంగా తాటి, చెట్ల పై నుండి ప్రమాద వశాత్తూ పడి మరణించిన,వికలాంగులు ఐన వారికి గత రెండు సంవత్సరాల గడుస్తున్న కానీ వారికి ప్రభుత్వ పరంగా ఇచ్చే ఎక్స్ గ్రేషియోలను ఇవ్వకుండా వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ ఆరోపించారు, తాటి చెట్ల నుండి పడిన బాదితులను ఆదుకోవాలని కోరుతూ ఈనెల 14న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ఒక్కరోజు నిరాహార దీక్షలో జిల్లాలోని ఎక్స్ గ్రేషియో బాదితులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని చేయాలని అయన కల్లు గీత కార్మికులకు విజ్ఞప్తి చేశారు, సోమవారం చేర్యాల ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని వివిధ మండలాల అద్యక్ష, కార్యదర్శుల సమావేశం ఆంబాల బుచ్చి రాములు గౌడ్ అద్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి అరుణ్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తన ఎన్నికల ప్రచారంలో భాగంగా తాటి చెట్ల నుండి పడి,మరణించిన, అంగ వికలాంగులు ఐన కల్లు గీత కార్మికుల ఎక్స్ గ్రేషియో ను రెండు రోజులలో ఇస్తాన ని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు,గీత కార్మికుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి విస్మరించిందని ఆయన అన్నారు. కల్లుగీత ఫెడరేషన్ ఏర్పాటు చేసి 5000 కోట్లు బడ్జెట్లో కేటాయించాలని, పెండింగ్లో ఉన్న ఎక్సగ్రేష్టియా వెంటనే ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలోతెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం చేర్యాల,కొమురవెల్లి, దుల్మిట్ట,మద్దూరు,మండలాల అధ్యక్ష, కార్యదర్శులు అనగోని నర్సింలు,తాల్లపల్లి రాజు గౌడ్, కొల సత్తయ్య,బొంగోని భాస్కర్ బూడిద చెందు, పట్టణ అద్యక్ష, కార్యదర్శులు గుడాల గణేష్, పచ్చిమడ్ల రాములు, పట్టణ నాయకులు గుడాల రాజయ్య, నేరెళ్ళ నరేష్,పచ్చిమడ్ల సత్తయ్య, ఎలికట్టే రాము,పచ్చిమడ్ల ఐలయ్య, గుడాల యాదగిరి, పచ్చిమడ్ల కృష్ణమూర్తి, కొయ్యడ బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**కొమురవెల్లి, మన చౌరాస్తా :** జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను కొమరవెల్లి మండల కేంద్రంలో బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు బొంగు రాజేందర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మండలంలో ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేశారు. బొంగు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవకై అంకితమైన పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించానని అన్నారు. అతి తొందరలోనే మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని కోరుకున్నారు.

# జనాభా నియంత్రణకు కృషి చేయాలి

**జనగామ, మన చౌరాస్తా :** ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు తో కలిసి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. బస్టాండ్ చౌరాస్తా నుండి కలెక్టరేట్ వరకు వైద్య సిబ్బందితో జనాభా నియంత్రణపై భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 1987 లో ఐక్యరాజ్య సమితి జనాభా నియంత్రణకు చర్యలు తీసుకోగా 1989 జూలై 11వ తేదీ నుంచి ప్రపంచ జనాభా దినోత్సవంగా పాటించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. జనాభా నియంత్రణ కోసం 61 శాతం లక్ష్యానికి గత సంవత్సరం 54 శాతం సాధించడం జరిగిందన్నారు. ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే చేపట్టి కొత్తగా వివాహం జరిగిన మహిళలను గుర్తించి 23 సంవత్సరాలు ఉండి, ఆరోగ్యవంతురాలిగా ఉన్నప్పుడే గర్భం దాల్చేలా చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులకు తెలియ చెప్పాలన్నారు. శిశువుకు శిశువుకు మధ్య 3 సంవత్సరాల వ్యవధి ఉండే విధంగా కుటుంబ నియంత్రణకు తీసుకునే చర్యలు వివరించి చెప్పాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు మాట్లాడుతూ మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతురాలిగా ఉన్నప్పుడు గర్భం దాల్చినట్లయితే గర్భస్రావాల రేటు తగ్గుతుందని, వైద్య సిబ్బంది ఆ దిశగా కృషి చేయాలన్నారు. అనంతరం ఒక పాపతో కుటుంబ నియంత్రణకు కృషి చేసిన కొండ పద్మను ఆదర్శ కుటుంబంగా గుర్తిస్తూ శాలువా కప్పి, మెమెంటోతో పాటు ప్రశంస పత్రాన్ని అందించారు. అదేవిధంగా అత్యధికంగా 700 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసిన డాక్టర్ శకుంతల, మోటివేషన్ పర్సన్ దీపారాణి, ఉత్తమ సేవలందించిన దేవరుప్పుల మండల పి.హెచ్.సి. కి చెందిన ఆశా కార్యకర్త స్వప్నలను ఘనంగా సన్మానించారు. సమావేశంలో డాక్టర్లు, ఏ.ఎన్. ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ సమస్యలు పరిష్కరించాలి

- **సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్క రించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జనగామ మున్సిపాలిటీ ముందు ధర్నా ని ర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశ్వర్లుకు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ జనగామ మున్సిపాలిటీ పరిధిలో 30 వార్డులు నివాసం ఉంటున్న ప్రజలు మున్సిపల్ సేవలు సక్రమంగా అందక ఇబ్బందులకు పడుతున్నారన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య కార్మికులు జనాభాకు అనుగుణంగా లేకపోవడంతో పట్టణంలో ఎక్కడి చెత్త అక్కడే ఉండడంతో పట్టణం అధ్వన్నంగా తయారైందన్నారు. కుక్కలు, కోతులు బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సెంట్రల్ లైటింగ్ పని సక్రమంగా లేదని, బ్రిడ్జి పగులు పట్టి పెచ్చులు ఊడి కూలిపోతున్న పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా స్పెషల్ ఆఫీసర్ పింకేష్ కుమార్, కమిషనర్ వెంకటేశ్వర్లు సమన్యాయంతో జనగామ పట్టణంలో పేర్కొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు హోలియా బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, చుంచు విజ యేందర్, చందు నాయక్, పొతుకునూరి ఉపేందర్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పల్లెలు లలిత, పందిళ్ళ కళ్యాణి, బొట్ల శ్రావణ్, పాముకుంట్ల చందు, పాము శ్రీకాంత్, పగిడిపల్లి బాలమణి, శాఖ కార్యదర్శిలు ధరావత్ మహేందర్, జయ, అనిత, రమ, వెంకటేష్ సుధాకర్, మునీర్, గౌసియా, నాజియా, శాంతా, శశిరేఖ, సంతోష, మల్లేష్, రాజ్, లక్ష్మి, వసంత, నీలిమ, అనిత, కమల, అండాలు పాల్గొన్నారు.








# ఘనంగా ఎమ్మెల్యే పల్లా జన్మదినం

## పార్టీ ఆఫీసులో వేడుకలు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజే శ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గురువారం జనగామ జిల్లా పార్టీ కా ర్యాలయంలో రఘునాథపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బక్క నాగరాజు యాదవ్, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ప్రమాదానికి గురైన చికిత్స విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకుని ప్రజా జీవితంలోకి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్లు చైర్మన్ సిద్ధి లింగం, మాజీ మార్కెట్ చైర్మన్ బండ పద్మ యాదగిరి, లింగాలఘనపూర్ మండల అధ్యక్షుడు బస్వాగని శ్రీని వాస్, జిల్లా నాయకులు లింగాల సింధు, బీఆర్ ఎస్వీ రాష్టం కార్యదర్శి కొమ్ము రాజు, జిల్లా ఎన్నికల అధికార ప్రతినిధి రావెల రవి, జనగామ మండల అధ్యక్షుడు భైరగోని యాదగిరి, మాజీ కౌన్సిలర్ దయాకర్, జిల్లా మహిళా నాయకులు మడ్లపల్లి సునీత, విజయ, మాజీ ఎంపీటీసీ నాగరాజు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ శివరాత్రి రాజు, బీఆర్ఎస్ నాయకులు బొల్లా సంపత్ యాదవ్, మాజీ సర్పంచ్ సేలంద్ర కొమురయ్య యాదవ్, జిల్లా యువజన నాయకులు చెండి భరత్, రఘునాథపల్లి సోషల్ మీడియా ఇంచార్జి జోగు శ్రీకాంత్, కావటి రవి, అంజయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



### క్యాంపు ఆఫీస్‌లో ర్తదానం..

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి ప్రారంభించాగా పలువురు రక్తాదానం చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సిహులు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జమున, మాజీ కౌన్సిలర్లు ముస్త్యాల దయాకర్, సమద్, పాండు, మాజీ మార్కెట్ చైర్మన్ బండ పద్మ యాదగిరిరెడ్డి, ఉల్లెంగులు సందీప్, యాకూబ్ పాషా తదితరులు ఉన్నారు.

### సహస్ర కిడ్స్ వరల్డ్‌లో..

జనగామ అభివృద్ధి ప్రదాత డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా పట్టణ 21వ వార్డు కురుమవాడ లోని సహస్ర కిడ్స్ వరల్డ్ స్కూల్లో మామిడాల రాజు ఆధ్వ ర్యంలో చిన్నారుల వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, వార్డు అధ్యక్షుడు మంగ రామకృష్ణ, ప్యారపు యాదగిరి, బాలమైన రమేష్, చిన్నం రాజు, పర్ష సిద్ధులు, చౌదర్పల్లి శేఖర్, చిటుకుల అంజయ్య పాల్గొన్నారు.





## అతిథి గురుకులంలో..

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని చంపక్ హిల్స్ ఆవరణలో ఉన్న అతిథి గురుకుల పాఠశాలలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లేంగుల సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రత్యేకంగా చికెన్ మెనూతో మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడాల రాజు, పట్టణ నాయకులు తిప్పారపు విజయ్, చెన్నూరి నవీన్, చిన్నం రాజు, నమిలె కిరణ్, కనికరం టిల్లు తదితరులు పాల్గొన్నారు.

### పల్లాకు శుభాకాంక్షలు..



జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గాను గుపహడ్ ప్రజాప్రతి నిధులు శుక్రవారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ పద్మ బాలస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమ ఐలయ్య, ఉపాధ్యక్షుడు కొర్ర శంకర్ నాయక్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి యాకుబ్ పాషా ఉన్నారు.



## జర్నలిస్టుకు ఆర్థిక సాయం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ప్రజాపక్షం జర్నలిస్టు తెలుకంటి శ్రీనివాస్ ఇటివల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని సామాజిక సేవ నేత, బీఆర్ఎస్ నాయకుడు కొడూరి శివ కుమార్ రూ.5 వేల ఆర్థిక సహాయం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తేలుకంటి మురిళి, ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా జర్నలిస్ట్ తేలుకంటి శ్రీనివాస్‌కు తనవంతు సాయం అందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జనగామ జిల్లా రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణరెడ్డి, మండల అధ్యక్షుడు బొడిగం చంద్రరెడ్డి, ఎంపఈటీసీల పోరం మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్, మాజీ ఎంపిపి భావండ్ల కృష్ణంరాజు, మాజి వైస్ ఎంపిపి అనిల్ రెడ్డి మాజీ ఎంపిటిసి కర్ణాల వేణుగోపాల్ పాల్గొన్నారు.